జైలులోపల :

# పతితుని హృదయం

వట్టికోట ఆళ్వారుస్వామి

"అంతా వచ్చారా? ఏం, మగ్గాల చప్పుడు కావడం లేదే!" అంటూ అధికారధ్వనిలో దఫేదారు తిరుపతయ్య నేతశాలలో ప్రవేశించి లోపలనున్న ఖైదీలను లెక్కించసాగాడు.

అక్కడక్కడ ఇద్దరు,ముగ్గురు కూడి, ఆనాడు ఉదయం ఉరి తీయబడ్డ వ్యక్తి గురించి మాట్లాడుకుంటున్న ఖైదీలు తిరుపతయ్య రాగానే తమ స్థానాలలోకి వెళ్ళి కూర్చున్నారు.

"గండయ్య రానట్టుందే?" తిరుపతయ్య ప్రశ్నించాడు.

"రాలేదు సార్" ఒక ఖైదీ జవాబిచ్చాడు

"ఎంత చెప్పినా వాడికి బుద్ధిరాదు, ఎప్పుడూ ఎక్కడో తిరుగుతుంటాడు. ఎక్కువ శిక్షవాడని నేను కొంచెం చనువుగా మెదులుతుంటుంటే అధికారులతో నాకు మాట తెచ్చేలాగున్నాడు." అంటూ నేతశాల వదిలి "మగ్గాలు ఆడనివ్వండి" అని ఆజ్ఞాపించి గండయ్య కొరకు బయలుదేరాడు తిరుపతయ్య.

తిరుపతయ్య అటుపోగానే ఖైదీలు మళ్ళీ మాటల్లోపడ్డారు.

"చూచావురా! తిరుపతయ్య ముఖంలో ఇంతన్నా విచారముందో!"

"విచారమెందుకురా వాడెవడు, వీడెవడు?"

"పాపము! ఉరితీసిన సంగతి అతని వాండ్లకు తెలుపుతారో, లేదో"

"తెలిసికొని మాత్రము ఎవరు ఏం చేస్తారు? వచ్చిన దగ్గరకు చేరుకున్నాడు"

"అది కాదుకాని, ఓ మనిషిని ఇంకో మనిషి చేతులుకట్టి, ఉరిపెట్టి వ్రేలాడతీస్తే చచ్చిందాక గుడ్లుమిటకరిస్తూ చూడటానికి అక్కడ నిలుచున్న వాండ్లకెట్లా మనసొప్పిందో? నాకైతే అతని పీనిగెను చూడటానికి కూడ మనసొప్పలేదురా!"

"ఏమి వగలమారి మొగోడివిరా. రేపు నీకు జవాను కొలువిచ్చి ఉరితీయమంటె తీయక ఏంచేస్తావు? ఖానూను ప్రకారం ఎవరైనా చేయాల్సివస్తుందోయ్! ఖానూనంటే ఏం పిల్లకాయలాటనుకున్నవా?"

---

కున్నారు. కనుక సమస్య ఇందిరా కాంగ్రెస్ గెలుపు ఓటమిలదికాదు. సమస్య పార్లమెంటరీ రాజకీయాల లెజిటిమెసీ (సంబద్ధత)ది. ఏవేషంకట్టి వచ్చినా ప్రజా రాజకీయాలపై కత్తి కట్టడానికే పార్లమెంటరీ వొత్తినెగదోస్తున్నారనేది వర్గపోరాట చైతన్యంలో రాటుదేలుతున్న ప్రజలు గ్రహిస్తారు. చైతన్యపరిధిలో ఎన్నికలను బహిష్కరిస్తారు.

డిసెంబర్ 4, 82

— సంపాదకుడు

ఈ విధంగా ఖైదీలు చర్చించుకుంటూండగా తిరుపతయ్య గండయ్యను వెంట బెట్టుకొని నేతశాలకువచ్చి, మగ్గాలపని ఆగి ఉండుటనుచూచి "మీకేమైంది ఈ రోజు పని బొత్తిగా చేయడంలేదు. చెప్తున్నాను బాగావినండి, మీ అందరిని దొర దగ్గరకు తీసికెళ్ళి నిలబెడ్త." హెచ్చరించాడు తిరుపతయ్య.

తిరుపతయ్య వెనుక నిలబడి విచారంతో తలనేలకువేసిఉన్న గండయ్య "దొర దగ్గరికెందుకు? ఉరి దగ్గరికి తీసుకెళ్ళరాదు ?" అంటూ కండ్లనీరు తుడుచుకున్నాడు.

గండయ్య కంటినీరు చూడగానే తిరుపతయ్య చలించిపోయాడు. "ఈవాళ గండయ్య నాటక మాడుతున్నాడే. ఆడదానిలాగ ఏడ్వటం మొదలుపెట్టాడు, ఒకసారైనా వాడి ముఖం చూచావో లేదో వాడు చస్తే చుట్టం చచ్చినట్టు ఏడుస్తావెందుకు?" తిరుపతయ్య టోపి క్రిందబెట్టి బీడీ కాలుస్తూ అడిగాడు.

"మాఖైదీలకు చుట్టాలము మేము కాకపోతే నీవవుతావా? తిరుపతయ్యా! పిల్లలు గలవాడిది, సంసారం చేస్తున్నావు కూడ. 25 ఏండ్ల వయసు కుర్రోడ్ని పెండ్లికొడుకోలె పట్టుకెళ్ళి స్తంభాని కేలాడదీయడానికి నీకు చేతులెట్లా వచ్చాయి? నీకు కోపమొస్తె మానెగాని నీవు మనిషివికావయ్యా!" అని గండయ్య గంభీరంగా అన్నాడు.

"పిచ్చోడా నేను కాకపోతే ఇంకోడు తయారవుతాడు ఈ పనికి. ఉరితీయ డానికి మనుషులు లేక ఉరితీయడం ఆగిపోతుందనుకున్నావా?" తిరుపతయ్య నిర్లక్ష్యంగా జవాబిచ్చాడు మూపిమూసిగా నవ్వుతు.

"నీ సంగతే కాదు నేను అనేది ఉరితీసే వాండ్లగురించే అడుగుతున్నాననుకో. ఎవడు తీశాడో ఈ పద్ధతిగాని ఉరితీసిందానికంటె 50 ఏండ్లో 60 ఏండో జైల్లో ఉంచింది మంచిది." గండయ్య అన్నాడు.

"లేకుంటే నీ పద్ధతి అంటే, నీ గ్యాంగు పద్ధతితో చేస్తే యింకా బాగుంటుందిరా? అంటూహేళనగా నవ్వాడు తిరుపతయ్య.

"తిరుపతయ్య సార్! మాకంటే నీవు మెరుగని సంతోషిస్తున్నావ్? నీవేమైనా అనుకో, మనసుమండి అనేస్తున్నాను. మేము తప్పుచేస్తే జైలుశిక్ష వేసిన వాండ్లు ఒక మనిషిని ఉరితీసినవాడికీ కూడా కఠినశిక్షవేస్తె బాగుంటుంది" గండయ్య కోపంతో అన్నాడు.

"నేను ఖానూను ప్రకారము ప్రభుత్వ ఆజ్ఞతో ఉరితీశాను తెలుసా! నన్నెవరు శిక్షిస్తారు? సరే కాని, మాటలు చాలా అయినవి. యికపోయి మగ్గముమీదకూర్చోపో. దొర వచ్చేవేళైంది." అంటూ తిరుపతయ్య డ్రెస్ సవరుకొంటు గేటువద్దనిలుచున్నాడు.

"నేను ఇవాళ దొరను కూడా అడుగుతా ఏమైనగాని ఇంత అన్యాయంగా ఉరి తీయడం బాగలేదని." అని గండయ్య కూడా తిరుపతయ్య పక్కన నిలుచున్నాడు.

847

తిరుపతయ్య కోపంగానటిస్తు "ఒరే! నీకు సిగ్గెందుకులేదు నీవు మీగ్యాంగు వాళ్ళు కలిసి ఎంతమంది ప్రాణాలు తీసారురా? ఎంతమంది పెండ్లిండ్లను ఎత్తగొట్టారురా? ఎన్ని కొంపల్ను నాశనం చేశారురా? అటువంటి నీవు ఎవరినో ఉరితీసినందుకు ఏడుస్తున్నావు? ఏమేమోవాదిస్తున్నావా? పైగా దొరను అడుగుతాడట దొరను ఎప్పుడైతివి పత్తిత్తువు" అని గట్టిగా మందలించాడు తిరుపతయ్య.

గండయ్య కడుపులోని దుఃఖము ఇప్పుడు రౌద్రి రూపము దాల్చింది. తానొక కేదీనని, అధికార సిబ్బందిలోని ఒక వ్యక్తితో మాట్లాడు తున్నాననే సంగతే మరిచిపోయాడు. ఉగ్రుడై "మాటిమాటికి మాతో పోల్చుకోవడానికి నీకు నోరెట్లావస్తుంది. తప్పతాగి, ఉడికీ ఉడకని మాంసము తిని. బజారు ముండలతో కాలము గడిపేమేము ఒళ్ళు మరిచి ప్రాణాలు తీశాం. దార్లు కొట్టి పెండ్లి పిల్లలపై నగలు అపహరించాం. ఇండ్లలో జొరబడి దోచుకున్నాం. మత్తుదిగింతర్వాత ఒక్కొక్కప్పుడు మా చేష్టలకు మేమే పశ్చాత్తాపపడ్డాం. మేము చదువురాని మొద్దులం. మాలో చదివినోడుగాని. మంచిచెడ్డ తెలిసినోడుగాని ఒకడుండడు చిన్నప్పటినుండి దొంగల సావాసంలో పెరిగాం. వాండ్లలో తిరిగాం. అవేబుద్ధులు, అదేబతుకు.

ఇప్పటికైనా మమ్ముల ఈ పనినుండి మాన్పించి మంచి విద్యావంతులుగా బుద్ధిమంతులుగా తయారుచేయడానికెవరైనా ముందుకొస్తే మా గ్యాంగు మాటేమోగాని నా వరకు నేను సిద్ధంగా ఉన్నాను.

మరి నీ సంగతేమంటావు? ఏదో ఖానూను ప్రకారమని అన్నావే. చదువుకున్న పెద్దలు, మావంటి వాండ్లను జేల్లోపెట్టి బాగుచేయతలచుకున్న పెద్దలు, మనిషిని చంపేదానికి ఖానూనువ్రాస్తే వాండ్లనుండి మావంటివాండ్లు ఏం నేర్చుకోవాలె? ఒకడు మనిషిని చంపడమే తప్పు అంటున్నఖానూను, ఇంకొకడిని ఉరితీసి చంపమని ఎట్లా అంటుంది? తిరుపతయ్య సార్!" గండయ్య గుడ్లెర్రజేసి గట్టిగా అడిగాడు.

తిరుపతయ్య వింతగా గండయ్యవైపుచూస్తూ "ఒరే! నీకు పిచ్చిలేసేటట్టున్నదిరా పో! లోపలికిపో! దొరవస్తున్నాడు" అంటూ తిరుపతయ్య క్రిమశిక్షణతో నించున్నాడు. గండయ్య కూడా దూరంగా నిలుచొని జేలరువైపు చూస్తున్నాడు.

జేలరు, జేలర్‌వెంట జమేదార్ గేటులోపలికి ప్రవేశించగానే జమేదారు రౌద్రముతో గండయ్య నుద్దేశించి "ఏమిరా? నీవు ఈరోజు గంజి తీసుకోలేదేం?"

గండయ్య జేలరుకు దండంపెట్టి "అయ్యా? ఉసితీసినప్పటి నుండి నాకు కడుపులో ఎట్లాగోఉంది. నాకెటూ తోచడంలేదు. మీరు చదువుకున్నోరుగూడా ఇటువంటి పనులుచేస్తే ఇక మా సంగతి ఎవరు అడుగాలె" అని గండయ్య ప్రశ్నించాడు.

జమేదారు అధికారధ్వనిలో "నీవు గంజి తాగుతావాలేదా?" అని గర్జించుతు ఓరకంటితో జేలరువైపు చూచాడు.

(మిగతా 74వ పేజీలో)

848

తవ్వితీసి అందరికీ నిరపేక్షగా పంచిఇచ్చాడు. ఆయన చేసిన ఈ సేవను గుర్తించి, విమర్శనాత్మకంగా ప్రతిస్పందించిన వాళ్ళు చాలా తక్కువ. పురాతత్వశాస్త్ర పరిశోధనకు, చరిత్రకు తేడాని గుర్తించని మన విమర్శకులు, చరిత్రకారులు ఆ సంబంధాన్ని ఎప్పుడూ అర్థంచేసుకోప్రయత్నించలేదు. తెలుగు సాహిత్యంలో ఎంతమంది పేరొందిన విమర్శకులు, చరిత్రకారులు తెరవెనుక బంగోరె చేసిన పరిశోధనకు, శ్రమకు ఋణపడిఉన్నారు! అయితే బంగోరెకు ఈ పరిశోధనలు మార్గాలుకావు, గమ్యమే. అందుకే తనదంటూ ఒక చారిత్రిక దృక్పథాన్ని అలవరచుకోలేకపోయిన పురాతత్వశాస్త్ర పరిశోధకుడుగానే ఆయన మిగిలిపోయాడు.

మార్గాన్నే గమ్యంచేసుకున్న ఈ పరిశోధనా ప్రయాణికుణ్ని అస్థిరజీవితం, ఆందోళనా స్వభావం, విద్యాలయాలు కలుగజేసిన ఒంటరితనం చివరికి హిమాచల ప్రదేశ్‌లో సట్లెజ్ నదీతీరాన్ని చేర్చాయి. మేధస్సురీత్యా ఒంటరితనాన్ని, నిరాశావాదాన్ని భరించలేకపోతున్నానని తన ఆఖరిజాబులో రాసిపోయాడు.... Casting off the skin with his own hands. ఆయన ఆత్మహత్య చరిత్రకారులు పురాతత్వశాస్త్రవేత్తలకు చెప్పుకోకుండా మిగిలిపోయే కృతజ్ఞత.

— సురా

---

4 వ పేజీ తరువాయి....

జేలర్ అయోమయస్థితిలో కపటబింకముతో తల నాడించాడు.

"తాగనుసార్ !" గండయ్య నిర్భయంగా జవాబిచ్చాడు.

"ఒంటిగదిలో మూసేసి తర్వాత నావద్దకు తీసుకొనిరాండి. వాడికి మంచిగా బుద్ధిచెప్పితే రోగంకుదురుతుంది. గంజి తాగుతాడు. చదువుకున్నోళ్ళ సంగతి తెలుస్తుంది" అంటూ వెళ్ళిపోయాడు జేలరు.

[ఎమర్జెన్సీ చీకటి రోజుల్లో 1975 డిసెంబర్ 1 న కామేప్రిడ్ప భూమయ్య, కిష్టాగౌడ్‌లను ఇందిరా వెంగళరావు ప్రభుత్వం ఉరితీసింది. 47 అగస్టు 15 తర్వాత ఉరిశిక్షకు గురిఅయిన మొదటి రాజకీయఖయిదీలు వీళ్ళు. రాజకీయ ఖయిదీల విషయంలోనే కాదు, భారతీయ శిక్షాస్మృతిలోనే ఉరిశిక్ష అనేది రద్దుచేయాలన్నది పౌర ప్రజాస్వామికహక్కుల ఉద్యమ దృక్పథం. కామేప్రిడ్ప భూమయ్య, కిష్టాగౌడ్‌ల ఉరిశిక్షలకు పూర్వం సికిందరాబాదు జెయిల్లోనే కర్నూలుజిల్లాకు చెందిన రోశయ్య, పాపయ్యలను ఉరిదీసారు. ఇటీవలకాలంలో బిల్లా, రంగాలను ఉరితీసారు. 1952 కు పూర్వమే వట్టికోట ఆళ్వారుస్వామిగారు రాసిన పైకథ 'నేరస్తులను' కూడ ఉరితీసే శిక్షాస్మృతి స్వభావాన్ని ప్రశ్నించింది. ఇంక రాజకీయ ప్రత్యర్థుల విషయంలో ఈ శిక్షాస్మృతిని అమలుచేయడం ఎంతనేరమో ఎంతఅనాగరికమో, ఎంత అప్రజాస్వామికమో వేరే

— సంపాదకుడు ]

918